పత్రికాప్రకటన కాకినాడ, 21.12.2018

మేథో వికాశానికి దోహదం చేసే క్విజ్ పోటీలను విద్యార్థులు హాబీగా అలవచుకోవాలని జిల్లాకలెక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు.

శుక్రవారం స్థానిక దంటు కళా క్షేత్రంలో నిర్వహించిన రిలయన్స్ ధీరూభాయి అంబానీ క్విజ్ గ్రాండ్ ఫైనల్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో పోటీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య, ఉత్తమ ప్రమాణాలు లక్ష్యంగా సామాజిక బాధ్యతా దృక్పధంతో గడచిన 9 సంవత్సరాలుగా క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నందుకు రిలయన్స్ సంస్థను అభినందించారు. ఇదే స్పూర్తితో జిల్లాలోని కార్పొరేట్ సంస్థలు విద్యార్థులలో మేధో సంపత్తిని పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. క్విజ్ పోటీలలో పాల్గొనడం మంచి హాబీ అని, క్రొత్త అంశాలను తెలుసుకోవాలనే తపనతో పాటు, ప్రతి విషయాన్ని ఎప్పుడు, ఎందుకు, ఎలా అని తరచి విశ్లేషించే మంచి అలవాటును ఈ పోటీలు పెంపొందిస్తాయన్నారు. అలాగే క్విజ్‌లలో పాల్గొనడం వల్ల పోటీ తత్వం, నాయకత్వ పటిమ పెరుగుతుందని, ప్రతి విద్యార్థి క్విజ్ కార్యక్రమాలను అభిరుచిగా ఎంచుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను క్విజ్ పోటీలల్లో చురుకుగా పాల్గొనేట్లు ప్రోత్సహించాలని కోరారు. గ్రాండ్ ఫైనల్‌కు చేరిన విద్యార్థులను ఆయన అభినందించి, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా ఉత్సాహంగా పాల్గొవాలని కోరారు.

కార్యక్రమంలో సమాచార శాఖ డిడి యం.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ తమ టాలెంట్‌కు చాటిచెప్పేందుకు క్విజ్ పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గెలుపు ఓటములు ప్రధానం కాదని, పోటీ స్పూర్తే ఈ పోటీలకు ముఖ్యమన్నారు.

అనంతరం నిర్వహించిన క్విజ్ గ్రాండ్ ఫైనల్లో వీరవల్లిపాలెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు డి.ఎస్.ఎం.వి.యం.రామలక్ష్మణ, ఎ.వెంకటలక్ష్మి అత్యధిక స్కోరు చేసి రిలయన్స్ ధీరుభాయి అంబానీ క్విజ్-2018 విజేతలుగా నిలిచారు. అలాగే రన్నర్స్‌గా గౌతమి మున్సిపల్ స్కూల్, మండపేట విద్యార్థులు యు.దీప్, ఎన్.నవ్యలు నిలిచారు. వీరికి రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.మహాలక్ష్మి బహుమతులుగా లాప్‌టాప్‌లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో రిలయన్స్ సైట్ హెడ్ అక్షయ భక్షి, ఫైనాన్స్ హెడ్ సుధీర్.ఎస్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ యం.ఇనోస్, సిఎస్ఆర్ విభాగాధిపతి పోతాప్రగడ సుబ్రమణ్యం, వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)